To,

Listing Compliance Department, The National Stock Exchange of India Ltd., (Through NEAPS) **Symbol: EMIL** **Series: EQ** **ISIN: INE02YR01019**	Listing Compliance Department BSE Limited (Through BSE Listing Centre) **Scrip Code: 543626**

Dear Sir/Madam,

Sub: Newspaper Advertisement pursuant to Regulation 30 and 47 read with Regulation 44 of SEBI (LODR) Regulations, 2015.

Please find enclosed herewith the copies of Newspaper Advertisement published in **Business Standard (English) and Suryaa (Vernacular)** on 31st August 2026, both having electronic editions in accordance with MCA General Circular No.09/2023 read with Circular No.20/2020 dated 05th May 2020 intimating convening of 08th Annual General Meeting of the Company on Friday, 25th September 2026 at 12:30 p.m. through Video Conferencing/other Audio-visual Means.

The advertisement copy is also available on the company's website at investors.electronicsmartindia.com.

We request you kindly take the above information on record.

Thanking You,
For and on behalf of **Electronics Mart India Limited**

Rajiv Kumar
Digitally signed by Rajiv Kumar
Date: 2026.08.31 12:36:40 +05'30'

Rajiv Kumar
Company Secretary and Compliance Officer

Date: 31st August 2026
Place: Hyderabad

Encl.: as above

quick scroll

Sarvam Cofounder Vivek Raghavan named among top AI leaders by *TIME*

Vivek Raghavan, cofounder of Sarvam AI, has been named as one of the 100 most influential leaders in artificial intelligence (AI) by *TIME Magazine*. "This recognition reflects his work over the decades building the rails that make technology more useful and accessible to people," Sarvam wrote in a post on X on Sunday. Sarvam, the Indian frontier model company, is now backed by HCLTech and Nvidia and valued at about $1.5 billion currently. Sarvam AI was selected by the India AI Mission this year to build the country's first sovereign LLM (large language models) ecosystem, developing an open source 120 billion parameter AI model to enhance governance and public service access through use cases like 2047: Citizen Connect and AI4Pragati. It launched two indigenous LLM earlier this year, specifically trained on Indian languages. OUR BUREAU



DWS shifts AI fund bets from chipmakers

DWS Group has shifted the focus of its artificial intelligence investments to hyperscalers from chip producers, arguing that a slowdown in AI infrastructure spending will hit semiconductor companies first. Since May, portfolio manager Christoph Schmidt has lowered the DWS Concept Kaldemorgen fund's equity exposure to AI infrastructure to 14 per cent from a quarter and raised the investment in hyperscalers to 18 per cent. Overall, its exposure to AI stocks has shrunk to less than a third, from 41 per cent."It's less about investments suddenly drying up, and more about where AI investments will plateau," said Schmidt. "As soon as the market anticipates that a plateau is approaching, it naturally becomes more difficult for AI providers, because for them, that means growth will gradually level off." The Nasdaq 100 Index, which is heavily weighted toward technology stocks, fell 6.6 per cent in July. BLOOMBERG

China's CXMT sues US' Pentagon over military firm listing

China's top memory chipmaker, ChangXin Memory Technologies, sued the Pentagon on Friday over being placed on a list of companies the US says are aiding Beijing's military. "CXMT is not affiliated with the Chinese military," the company said in the federal lawsuit. "CXMT designs, produces, and sells its DRAM chips for civilian and commercial use, not for military use." The US Defense Department told *Reuters* in a statement: "As a matter of policy, the Department does not comment on pending or ongoing litigation." The Pentagon designated CXMT a Chinese military company under the Biden administration, and the Trump administration kept the firm on the list in a June update. CXMT's lawsuit seeks to overturn the designation and remove itself from a Pentagon list. CXMT is China's top maker of dynamic random-access memory chips, which are widely used in smartphones, personal computers, servers, artificial intelligence systems and other electronics. REUTERS

Cyient looks to scale beyond ER&D; eyes long-term deals

SHIVANI SHINDE
Mumbai, 30 August

After spending a little over 16 months overhauling Cyient DET's strategy, Chief Executive Officer (CEO) and Executive Director Sukamal Banerjee believes financial year 2027 (FY27) will mark the start of the execution phase for the engineering, research and development (ER&D) firm.

The company has increased spending on sales and marketing, cut general and administrative costs, revamped sales teams in some businesses and created a chief technology officer (CTO) organisation since Banerjee took charge.

The changes come as Cyient seeks to return to a stronger growth trajectory. The group reported revenue of $821 million in FY26, with services (DET) accounting for around $657 million. Including acquisitions already announced, Banerjee expects the group to reach a billion dollar revenue run rate "very quickly" over the next couple of quarters. A key part of the strategy is Cyient's shift from being primarily identified as an engineering, research and development (ER&D) services company to what Banerjee calls a "lifecycle engineering services" firm.

The company is looking beyond the engineering and design stage of a product to areas such as manufacturing, quality and servicing, where engagements can stretch across several years or even decades.

"The end result we are seeking in each of our industries is a longer term, visible, sticky business," said Banerjee. "And the way to do it is, what is longer term sticky for the customer, and align to that."

Banerjee shared that engineering work increasingly extends well beyond designing a product, particularly in sectors such as aerospace, automotive, energy and medtech. "While building a product can take two to three years, or five to seven years in aerospace, those products can remain in operation for anywhere between eight and 100 years, creating opportunities across their lifecycle," he explained.

> "THE END RESULT WE ARE SEEKING IN EACH OF OUR INDUSTRIES IS A LONGER TERM, VISIBLE, STICKY BUSINESS"
>
> Sukamal Banerjee
> CEO & Executive Director, Cyient

The shift is also aimed at reducing volatility in Cyient's business. In connectivity, for instance, a large portion of work is linked to customers' capital expenditure. While the company may have visibility on how much customers will eventually spend, the timing of that expenditure can be difficult to predict, affecting quarterly revenue visibility and capacity management.

To address this, Cyient has been working on changing the portfolio of work it takes on. For instance, in the connectivity vertical the company has completely revamped its sales team, redirecting it towards areas where it sees greater growth potential. "We are already seeing early signs of the change through its deal funnel, including some advanced large-deal discussions," he added.

Technology is the other leg of the transformation. "We have created a CTO organisation, which did not exist earlier, and intends to run it as an R&D organisation rather than measuring it on quarterly revenue. The team is already working on areas such as physical AI (artificial intelligence) and quantum computing."

The company is also using AI internally across functions, including sales and finance. "It's not that AI is only in one pocket or only in technology bucket. It's probably one of the most pervasive general-purpose technology in a long, long time. So everybody has to deal with it," said Banerjee.

Cyient has also built agentic AI platforms around its lifecycle engineering strategy and is in active discussions with customers. However, the company currently sees data as a bigger business opportunity than AI itself, particularly given its experience working with operational data from areas such as mining, plant operations and maintenance, and overhaul shop floors.

The company is also looking to move up the dealsize curve. While it may not yet be in a position to routinely win billion dollar engagements, Banerjee said Cyient can compete for deals ranging from $30-40 million to $50 million-plus and around $100 million. "We are not trying to get into the red ocean which exists in IT outsourcing. Some of our peers have publicly announced that as mid-sized companies, they would like to disrupt the apple cart of the larger system integration companies. That is not our playbook," he added.

Day traders pull away from South Korean chip leveraged ETFs amid tight regulation

An onerous mock trading course is becoming an effective tool for South Korea to cool investor fervor over risky products that have turned the country's $4.3 trillion stock market extremely volatile. Leveraged exchange-traded funds targeting twice the daily returns of chipmakers Samsung Electronics Co. and SK Hynix Inc. have seen their trading value collapse to 4 per cent of its June peak and are set for their first monthly outflow. Key to sapping demand has been a series of regulatory tightening moves, most recently a rule to complete five-day simulated trading. Investors must download a Windows-only program on PCs and spend at least an hour a day learning the ropes — and the risks — of leveraged trading with virtual cash. Interviews with several Korean retail investors suggest the new requirement, effective August 19, is too cumbersome to meet. BLOOMBERG

Cashfree rolls out AI agents to automate payment ops

AJINKYA KAWALE
Mumbai, 30 August

Fintech firm Cashfree Payments is rolling out artificial intelligence (AI) agents to merchants to automate payment operations. This comes as these companies increasingly turn to agentic use-cases in India to build revenue streams beyond payments processing.

The AI agent called Relay can be deployed by merchants for use cases such as retrying failed payments, following up on abandoned carts, confirming cash-on-delivery orders before dispatch, managing failed subscriptions and filing disputes, among others.

The company is targeting ₹20,000 crore in lost gross merchandise value (GMV) through agents that can nudge customers who are likely to abandon a transaction. It can be done by initiating a voice or text-based interaction, or convert them by offering discounts.



Tech deployment

- AI agent called Relay can be deployed for retrying failed payments, following up on abandoned carts, among other things
- Cashfree targeting ₹20,000 crore in lost gross merchandise value
- It will cut time spent by small businesses on payment operations to 45 minutes a week from 60 minutes

"Today, merchants have a growth team who call customers to understand why they abandoned their cart or if they faced issues during payment. These teams could give a customer a discount. These functions would now be powered by an AI agent," said Mayank Juneja, director, engineering, Cashfree Payments.

A small, medium business (SMB) could spend around 60 hours a week on operations related to payments. Cashfree claims to cut this time down to 45 minutes with its agent.

The agent runs on the Bengaluru-based company's infrastructure. "Merchant transaction data is not sent to external AI providers," it said.

Beyond e-commerce, Juneja said the agent could also be deployed for use cases such as loan recovery. This could include following up with customers, and examining e-payment mandates.

The launch of the agentic service opens up a new revenue line for fintechs like Cashfree who operate on thin payments processing margins in the competitive payments industry.

Cashfree said while the service is free at launch, it plans to introduce an outcome-based pricing in the future.

Cofounder Reeju Datta said that metrics such as the number of e-commerce carts converted using the agent and disputes successfully resolved would serve as pricing parameters as the adoption grows.

This month, fintech firm Razorpay rolled out an AI model Vulcan that is trained across four billion transactions, to improve payment success rates and detect frauds. It claims to have been trained across 3 trillion data points with the model's ability to understand nearly 3,000 signals from each transaction.

What is different in this model is that instead of a specialised model each for routing, risk, fraud and checkout, a single model like this understands all data points at one point.

India's venture capital recovery looks anaemic

Deal value grows just 5% against 161% global surge in first 7 months of CY26

SURAJEET DAS GUPTA
New Delhi, 30 August

India showed a 13 per cent drop in venture capital (VC) deal volumes in January-July this year compared with last year, while deal value grew by a modest 5 per cent in the same period, according to numbers from GlobalData.

In terms of deal value, India was far behind the global average, which showed a staggering 161 per cent growth in the first seven months of the year over the same period last year. In terms of deal volume, too, India's decline was far sharper than the global average drop of just 2 per cent during the same period.

As a result, India accounted for only 1 per cent of global VC funding value and 7 per cent of the total volume of deals in the first seven months of this year.

VC funding in India: Cause for worry

Country	% chg in deal Y-o-Y: Volumes Jan-July 2026	% chg in deal Y-o-Y: Value Jan-July 2026
India	-13	5
China	34	213
US	2	199
UK	1	113
Global average	-2	161

Source: GlobalData

Aurojyoti Bose, lead analyst at GlobalData, explaining India's lackluster performance, said, "This performance reflected continued investor caution and sustained valuation discipline across the domestic ecosystem. While deal execution remained restrained, selective capital allocation towards fundamentally sound enterprises prevented an outright decline in aggregate deal value."

However, he pointed out that globally, the seven-month period underscored a pronounced recovery in large-ticket financing rounds and improved investor confidence across the world's innovation sectors. "It also cemented China's position as the second-largest market in the VC landscape, standing just behind the US."

China's VC funding in January-July saw deal volumes rise 34 per cent year-on-year, while deal value surged 213 per cent. It accounted for 22 per cent of global deal volumes during the period and 9 per cent of global deal value. US was at the top of the charts, commanding 31 per cent of global deal volumes and 75 per cent of global deal value. In the country, deal values shot up 199 per cent, but volumes rose by only 2 per cent. The UK matched India in terms of deal volume but had a larger share of deal value, pegged at 3 per cent.

India's big challenge has been to get investors to fund its emerging technology areas, from chip design and robotics to AI, despite government support. For instance, total funding in chip design companies since 2023 has been only $162 million.

మత్స్యకారులకు బిగ్ షాక్..



హైదరాబాద్ : ఉపాధి లభించి బతుకు చిత్రం మారుతుందని ఆశపడ్డ పేద లబ్ధిదారులకు ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం, అధికారుల అనాలోచిత నిర్ణయాలు శరాఘాతంగా మారాయి. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ పథకాల్లో భాగంగా తమ సొంత వాటా సొమ్మును సకాలంలో చెల్లించినప్పటికీ, వాహనాల పంపిణీ మాత్రం ముందుకుసాగడం లేదు. రవాణా శాఖ తెరపైకి తెచ్చిన 'రోడ్డు సేఫ్టీ సెస్' మెలికతో వేలాది వాహనాలు షోరూంలకు, శాఖాపరమైన కార్యాలయాల వద్దే నిలిచిపోయాయి.

చేపల విక్రయం.. : రాష్ట్రంలో మత్స్యకారుల ఉపాధి కోసం.. ఇతర ప్రాంతాలకు వెళ్లి చేపల విక్రయించేందుకు, రవాణాసౌకర్యం కోసం సబ్సిడీపై ప్రభుత్వం వాహనాలను అందజేస్తుంది. అందుకోసం పీఎంఎంఎస్వై కింద లబ్ధిదారులకు సబ్సిడీ అందజేస్తుంది. టూ వీలర్, త్రీవీలర్స్(ఐస్ బాక్స్), ఫోర్ వీలర్స్ (మొబైల్ ఫిష్ అవుట్ లెట్స్) కోసం అందజేస్తుంది. మహిళలకు 60శాతం, పురుషులకు 40శాతం సబ్సిడీపై వాహనాలను ఇస్తుంది. ఫోర్ వీలర్ కు 10లక్షలు, త్రీవీలర్ 3లక్షలు, టూ వీలర్ కు 75వేల ధరను ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ వాహనాల సరఫరాలో షోరూం ప్రైస్, ఐస్ బాక్స్, లైవ్ ఫిష్ ట్యాంక్ రిఫ్రిజిరేషన్ హైపోథికేషన్ ఛార్జెస్, హెచ్ఎస్ఆర్ పీ ప్లేట్ అన్ని కలిపి ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం.. : లబ్ధిదారులు ఐడెంటిటీ కోసం కేటాయించిన వాటాను కష్టపడి చెల్లించారు. అయితే, వాహనాల రిజిస్ట్రేషన్ సమయానికి వచ్చేసరికి అధికారులు కొత్త నిబంధనలను తెరపైకి తెచ్చారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం 'రోడ్డు సేఫ్టీ సెస్' చెల్లిస్తేనే వాహనాలను ముందుకు కదిలిస్తామని కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈఏడాది మార్చి 1 నుంచి ద్విచక్ర వాహనాలకు ప్రతి వాహనానికి ₹2,000 సెస్, మూడు చక్రాల వాహనాలు (3-వీలర్), నాలుగు చక్రాల వాహనాలు (4-వీలర్) ప్రతి వాహనానికి ఏకంగా ₹10,000 సెస్ చెల్లించాల్సిందేనని లబ్ధిదారులకు అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం.

సబ్సిడీ వాహనాలపై అదనపు సెస్ భారం!

సెస్ నిధులు.. : ఇప్పటికే అప్పులు చేసి సొంత వాటా కట్టిన పేద లబ్ధిదారులు, ఈ అదనపు భారాన్ని భరించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు మాత్రం సెస్ నిధులు చెల్లిస్తేనే వాహనాలు ఇస్తామని లబ్ధిదారులకు సమాచారం అందిస్తున్నారని చెప్పినట్లు సమాచారం. వేరే మార్గం లేక కొంతమంది లబ్ధిదారులు ఈ అదనపు మొత్తాన్ని కూడా చెల్లించినట్లు తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే లబ్ధిదారులపై ఈ అదనపు భారం పడినట్లు సమాచారం. ప్రభుత్వానికి ఈ భారం మోయాలని లేక రాస్తే బాగుండేదని పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు.

అధికారుల అలసత్వం

అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రధానంగా మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల విక్రయాలు, రవాణా కోసం సబ్సిడీపై మంజూరైన వాహనాలు కొన్ని నెలలుగా లబ్ధిదారులకు అందకుండా పోయాయి. అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండా, 'సెస్ మినహాయింపు లేదా బడ్జెట్ కేటాయింపు'పై స్పష్టత తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నెలలుగా నిరీక్షణ.. పట్టించుకోని సర్కార్ : ప్రభుత్వం సబ్సిడీపై వాహనాలు ఇస్తుందని మత్స్యశాఖ అధికారులు ప్రకటనలు చేశారు. దీంతో టూవీలర్, త్రీవీలర్ వాహనాల కోసం వేలల్లో దరఖాస్తు చేసుకొన్నారు, ఫోర్ వీలర్ కోసం 500వరకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే అధికారులు ప్రొసెస్ ను స్పీడప్ చేయకపోవడం, ప్రభుత్వం నుంచి సైతం పంపిణీకి, సెస్ పై క్లారిటీ రాకపోవడంతో పంపిణీ పెండింగ్ లో పడినట్లు సమాచారం. దీంతో మత్స్యకారుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అవుతుంది. నెల తరబడి వాహనాలకోసం ఎదురు చూస్తున్న పరిస్థితి. దీనికి తోడు లక్షల రూపాయలు అప్పులు చేసి వాహనాల కోసం చెల్లిస్తే వడ్డీపెరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వస్తే చేపలు విక్రయించి చెల్లిద్దామనుకుంటున్న మత్స్యకారులకు నిరాశే ఎదురవుతుంది.

అధికారులకు కమిషన్ లేదా? : మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అయితే వాహనాలకు లబ్ధిదారుల వాటాను డీడీ రూపంలో చెల్లిస్తున్నారు. దీంతో అధికారులకు కమీషన్ వచ్చే పరిస్థితి లేదు. దీంతో వాహనాలకు సంబంధించిన ఫైల్ ముందుకు సాగడం లేదని సమాచారం. కమిషన్ రాకపోవడంతోనే ఫైల్ పెండింగ్ లో పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అప్పులు చేసి వాటా చెల్లించాం : "సంవత్సరం కిందట రూ.వేలు అప్పు చేసి ప్రభుత్వానికి సొంత వాటా కట్టాం. ఇప్పటికీ వాహనం చేతికి రాలేదు. ఇప్పుడు మళ్లీ వేలల్లో 'సెస్' కట్టమంటే ఎక్కడి నుంచి తేవాలి?" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు ఉపాధి లేక, మరోవైపు కట్టిన డబ్బులకు వడ్డీలు పడి పేదలు నానా అవస్థలు పడుతుంటే.. అధికారులు మాత్రం సాంకేతిక కారణాలు, 'సెస్' పేరుతో సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, సెస్ భారం నుండి మినహాయింపు ఇచ్చి, నిలిచిపోయిన మూలనపడ్డ వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆ దిశగా ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకుంటారా? లేదా అనేది చర్చకుదారితీసింది.

తిరుమలలో భక్తుల రద్దీ..

శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం...!

తిరుమల : కలియుగ వైకుంఠమైన తిరుమల దివ్యక్షేత్రం భక్తుల గోవింద నామస్మరణలతో మారుమోగుతోంది. శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. శని, ఆదివారాలు వారాంతపు సెలవులు కావడంతో స్వామివారి దర్శనార్థం వేలాది మంది భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు.

ఎలాంటి ముందస్తు దర్శన టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం లభించడానికి సుమారు 12 గంటల సమయం పడుతోంది. భక్తుల రాక ఒక్కసారిగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని దాదాపు 20 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

ఈ క్రమంలోనే నిన్న ఒక్కరోజే మొత్తం 85,246 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి తమ తలనీలాలు అర్పించి మొక్కులు తీర్చుకున్న వారి సంఖ్య 34,085గా నమోదైంది. శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం రూ. 4.30 కోట్లు వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. వారాంతాల్లోనూ, ప్రత్యేక పర్వదినాల్లోనూ తిరుమలలో సాధారణంగానే రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఐతే విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలల సెలవుల నేపథ్యంలో కుటుంబసమేతంగా వచ్చే యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వేసవి, పండుగ సమయాల్లో ఉండే తరహా రద్దీ వారాంతాల్లోనూ కనిపిస్తుండటంతో అధికారులు క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. క్యూ కాంప్లెక్స్‌లు, బాహ్య క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు నిరంతరాయంగా మంచినీరు, అన్నప్రసాదాలు, పాలు పంపిణీ చేస్తున్నారు. భక్తుల భద్రత మరియు ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా అందుబాటులో ఉంచారు. చిన్నారులు, వృద్ధులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన సదుపాయాలు అందిస్తున్నారు. మరోవైపు కొండపై రద్దీ ఎక్కువగా ఉన్నందున తిరుమలకు వచ్చే యాత్రికులు టీటీడీ సూచనలను గమనించి తమ ప్రయాణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచిస్తున్నారు. రాబోయే రోజుల్లో రద్దీ కొనసాగే అవకాశం ఉన్నందున, దర్శన సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపికతో స్వామివారి దర్శనానికి సహకరించాలని ఆలయ యంత్రాంగం భక్తులను కోరుతోంది.

జనసేన వెంట జెన్‌జీ

● యువతలో పవన్ క్రేజ్.. ● ఎమ్మెల్సీ ఎన్నికలకు పనికివస్తుందా?

హైదరాబాద్ : తెలంగాణలో జనసేన తన పొలిటికల్ గ్రాండ్ ఎంట్రీకి గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను కీలకంగా తీసుకుంటున్నదా...? బీజేపీతో పొత్తు లేకుండా ఒంటరిగా బరిలోకి దిగడం ద్వారా ఇక్కడి యువతలో పవన్ క్రేజ్ ఎంత ఉందో తెలియజేసేందుకు ఖమ్మం- నల్గొండ- వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందా? అంటే అవుననే చెప్పాలి. అందరికంటే ముందు ఇక్కడ అభ్యర్థిని ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్.. అప్పుడే కార్యరంగంలోకి దిగి గెలుపు వ్యూహాలను రచిస్తుండటం పొలిటికల్ చర్చకు దారి తీస్తోంది.

గడల శ్రీనివాస్ ఎంపికతో చర్చ.. : ఖమ్మం- నల్గొండ- వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానం నుంచి గడల శ్రీనివాస్‌ను అభ్యర్థిగా ఖరారు చేసింది జన సేన పార్టీ. పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న శ్రీనివాస్.. గతంలో హెల్త్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. కరోనా సమయంలో కూడా అతను సర్వీసులో ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఈ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని యువత, ప్రజలతో ఉన్న సంబంధాలు పార్టీకి ఉపయోగపడతాయని అధిష్టానం భావిస్తోంది.

బీజేపీతో పొత్తుకు ప్రయత్నం..

తెలంగాణలో జనసేన పార్టీతో పొత్తు పెట్టుకోవాలని బీజేపీ భావించింది. కానీ పవన్ ఓవరాక్షన్ వల్ల బీజేపీ వెనక్కి తగ్గింది. తెలంగాణలో తనను అడుగు పెట్టనీయకుండా చేస్తున్నారని, మీ యబ్బ జాగీరా అనే అనుచిత వ్యాఖ్యలు ఆ పార్టీకి మేలు చేసేవిగా కాకుండా మరింత గ్యాప్‌నే పెంచాలని చెప్పాలి. ఈ క్రమంలో బీజేపీ జాతీయంగా తీసుకున్న పాలసీ మ్యాటర్‌లో భాగంగా ఒంటరి పోరుకే ముందుకు పోతామని ప్రకటించడంతో .. పవన్ సైతం ఒంటరిగా బరిలోకి దిగాడు. గ్రాడ్యుయేషన్ ఎన్నికల ద్వారా యువతలో ఉన్న క్రేజ్‌ను అందిపుచ్చుకుని తన సత్తా చాటాలని భావిస్తున్నారాయన.

ఎమ్మెల్యే టికెట్ కోసం బీఆర్ఎస్‌లో చేరి..

జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన గడల శ్రీనివాస్ గతంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డారు. ఆ తరువాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తెలంగాణలో జనసేన పార్టీ యాక్టివ్ కానుందనే సంకేతాలు అందుకున్న ఆయన పవన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆ వెంటనే ఆయనను పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ పవన్ నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయాలనే వ్యూహంతోనే జనసేనలో చేరినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇది ఇరువురికి ఇజ్జత్ కా సవాల్‌గా మారింది.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీల వైఫల్యంపై సెప్టెంబర్ మొదటి వారంలో

బీఆర్ఎస్ నిరసనలు!

హైదరాబాద్ : హామీల వైఫల్యంపై సెప్టెంబర్ మొదటి వారంలో బీఆర్ఎస్ నిరసనలు 100రోజులలో 6 ఆరు అబద్ధపు హామీలూయి నెరవేర్చె లేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సెప్టెంబర్ 2కి 3 సంవసరాలు. పూర్తి చేసుకున్న కెసిఆర్ కేటీఆర్ గారి ఆదేశానుసారం సెప్టెంబర్ మొదటి వారం లో నిరసన కార్యక్రమాలు హామీల అమలు విఫలంపై అమలు చేయని 6 గ్యారంటీల హామీలపై వారం రోజుల పాట్ నిరసన ర్యాలీలు. నాలుగో తారీఖు వృద్ధులకు వికలాంగులకు అమలు చేయని హామీలపై పెద్ద సంఖ్యలో తిరుమలగిరిలో నిరసన కార్యక్రమం. 7వ తరికు మండల కేంద్రంలో ఏర్పరిచిన ప్రజావాణిలో నిరసన వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. 100 రోజులు అన్నాడు,1000రోజులు అవుతున్న అమలు చేయని చేతగాని ప్రభుత్వం.

రేవంత్ రెడ్డి అన్నదమ్ములు దోచుకుంటున్నారని సెటిల్మెంట్లు దండాలు పాల్పడుతున్నారని అన్నారు. కుర్చీని ఎక్కడ లాక్కుంటారు అని కుర్చీకి మిగతా నాయకులు ఎక్కడ గుంజుతారో అని కొండ సురేఖ పంచాయతీ ముందటవేసుకున్నారు. అందులో భాగంగానే ఖూకి వెళ్లకుండా ఆగాడని అన్నారు. ఇద్దరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న నాయకుడు ఉంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రేవంత్ రెడ్డి. కోటి పదహారు లక్షలు భూములను 22ఏ లో పెట్టి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 22ఏ పేరుతోనే పెద్ద మోసం ,మూసి పేరుతో మోసం ,హైడ్రా పెరుటతో మోసం.. ఈ ప్రభుత్వమే మోసాలతో కోరుకున్న ప్రభుత్వం. రైస్ మిల్లరులపై ఇష్టానుసారంగా దాడులు. హైదరాబాదు నుండి సూర్యాపేట మీదుగా బులెట్ ట్రైన్ ను కమిషన్ల పైసలకోసం రూటు మార్చారు. స్కిల్ డేవోలేపమెంట్ యూనివర్సిటీకి వైస్ చౌ న్సిలర్ ఉండి దండగ. రైతుబంధు,రైతు భీమలేవు సంక్షేమ కార్యక్రమాలు లేవు,అభివృద్ధిలేవు. కేసీఆర్ ఉంటే నే మా బతుకులు బాగుపడుతావాని మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఎలా నడపాలో అవగాహన లేకపోతే తెలుసుకొని ప్రజల అవసరాలు తీర్చు. 97జీవో,22ఏ బంద్ చేసి తెలంగాణ ప్రజల అవసరాలు తీర్చాలని కోరారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ప్రజా ప్రభుత్వం

● రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా ● విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు ● 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి ● చింతకాని, బోనకల్ మండలాల్లో రూ.131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ● రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం --నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని-- వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం-- అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.అదేవిధంగా కలకోట - రాపల్లి--గన్నవరం-- ముసలిమడుగు--లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి--గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు.నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.

విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు: విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నా మని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నా మని తెలిపారు. తెలంగాణలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు.

రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు: రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను పూర్తిచేయడానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా: మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొంతమంది రాజకీయ వ్యక్తులు కృషి చేస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు.

'సమాజానికి ఉపయోగపడని టాక్సిక్'

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్, ఆగస్టు 30 టాక్సిక్ సినిమాపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమాలో అశ్లీలత ఎక్కువగా ఉందని విమర్శించారు. స్నేహితులతో కలిసి మూవీకి వెళ్లిన తాను, సినిమాలోని కొన్ని సన్నివేశాలను చూసిన అనంతరం మధ్యలోనే బయటకు వచ్చానని తెలిపారు.సినిమా అంటే కేవలం వినోదం మాత్రమే కాకుండా సమాజానికి ఏదో ఒక మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. అయితే టాక్సిక్ మూవీలో డ్రగ్స్, హత్యలు, మహిళల పట్ల అసభ్యకరమైన ప్రదర్శన తప్ప సమాజానికి ఉపయోగపడే సందేశం పెద్దగా కనిపించలేదని పేర్కొన్నారు.

ఇరుముడి సినిమాలో మంచి సందేశం ఉంది..

ఇదే సమయంలో ఇతర సినిమాలను ఉదాహరణగా రాజాసింగ్ ప్రస్తావించారు. ప్రముఖ నటుడు రవితేజ నటించిన ఇరుముడి సినిమాలో మంచి సందేశం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే దైవ సంబంధమైన అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చే సినిమాలు ప్రేక్షకుల్లో మంచి ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు.ఛావా సినిమాను ధార్మిక విలువలను కాపాడేలా తెరకెక్కించారు..ఛావా సినిమా గురించి కూడా రాజాసింగ్ ప్రస్తావించారు.

'సర్' నోటీసుల జారీపై కలెక్టర్లకు

సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక సూచనలు

● ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కలెక్టర్లతో తెలంగాణ సీఈవో సమీక్ష
● బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందించాలని ఆదేశం
● విచారణకు రెండు రోజుల ముందే ఓటర్లకు సమాచారం ఇవ్వాలి
● నోటీసులకు వారం రోజుల్లోగా వివరణ ఇచ్చే నిబంధనను కఠినంగా అమలు చేయాలి
● అభ్యంతరాలు, ఫిర్యాదుల వివరాలను ప్రతి వారం రాజకీయ పార్టీలకు అందించాలని సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీని అత్యంత నిక్కచ్చిగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. విచారణ జరిగే ప్రదేశం, తేదీ, సమయానికి సంబంధించిన వివరాలను కనీసం రెండు రోజుల ముందే ఓటరుకు తెలియజేయాలని నిర్దేశించారు. నోటీసు అందిన ఏడు రోజుల్లోగా వివరణ సమర్పించాలనే నిబంధనను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. అలాగే, మ్యాపింగ్ కానీ లేదా ఇతర సాంకేతిక లోపాలు ఉన్న కేసుల జాబితాను రాజకీయ పార్టీలకు అందజేయాలని సీఈవో సూచించారు. నోటీసులకు స్పందనగా సమర్పించాల్సిన పత్రాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల స్థితిగతులపై ప్రతి వారం రాజకీయ పార్టీలకు నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు సీఈవో వానం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జి.ఎస్. చారి తదితరులు పాల్గొన్నారు.